Eenadu 08/03/14

శనివారం 8 మార్చి 2014

# మెట్రోలో మహిళలకు అభయం

## నేడు ప్రత్యేకంగా సైక్లింగ్

ఈనాడు, హైదరాబాద్

హైదరాబాద్ మెట్రో రైలులో మహిళల రక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి మరోమారు స్పష్టం చేశారు. మహిళా సాధికారికతను హెచ్ఎంఆర్ ఒక సామాజిక బాధ్యతగా భావిస్తుందన్నారు. విద్యార్థులు, ఉద్యోగినులు, గృహిణులు భయం లేకుండా సురక్షితంగా ప్రయాణించేలా మెట్రోలో భద్రతా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం ఉదయం గచ్చిబౌలిలోని జీవవైవిధ్య పార్క్ నుంచి మహిళల కోసం సైక్లింగ్‌ను నిర్వహిస్తోంది. హైదరాబాద్ బైస్కిల్ క్లబ్‌తో కలిసి ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమాన్ని ఉదయం 7 గంటలకు కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్ సభ్యురాలు, రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి మిన్ని మ్యాథ్యూ ప్రారంభిస్తారు.

**మెట్రో తీసుకుంటున్న జాగ్రత్తలు..**

☛ మహిళల భద్రత కోసం ప్రత్యేకంగా కోచ్‌లలో మహిళా పోలీసులను నియమించనుంది. ☛ సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ☛ స్టేషన్లు, కోచ్‌లలో చీకటి లేకుండా వెలుతురు ఉండేలా జాగ్రత్తలు ☛ ఇంటి నుంచి స్టేషన్‌కు చేరుకునేందుకు కాలనీలకు ఫీడర్ బస్సులు ☛ స్టేషన్ల నుంచి సమీపప్రాంతాలకు స్కైవాక్స్ ☛ అత్యవసర వేళలో అందుబాటులో మహిళల కోసం విశ్రాంతి గదులు, వైద్య చికిత్స. ☛ ఎంపికచేసిన స్టేషన్‌లో మహిళల షాపింగ్ కోసం ఏర్పాట్లు.